## క్లుప్తంగా

### నేడు కోలవెన్నులో జగనన్న ఆరోగ్య సురక్ష

కంకిపాడు:మండలంలోని కోలవెన్ను గ్రామం లో ఈనెల 7వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అనూష తెలిపారు. ఆమె శుక్రవారం విలేకరు లతో మాట్లాడుతూ కోలవెన్ను సెక్రటేరియట్ పరిధిలో నిర్వహించే వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### తాగునీటి పైపులైను పునఃనిర్మాణం



నున్న(విజయవాడరూరల్): గొల్లపూడి-అవు టపల్లి వరకు నిర్మించే నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కోసం తవ్వకాలలో పాడైన తాగునీటి పైపులైను పునఃనిర్మాణం కోసం శుక్రవారం గ్రామ పంచాయతీ పనులు ప్రారంభించింది. గ్రామ శివారు విశ్వబ్రాహ్మణ కాలనీ, పవ ర్‌గ్రిడ్ కార్పొరేషన్, అపార్టుమెంటులోకి తాగునీటి సదుపాయం కోసం పైపులైను నిర్మిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ తెలియజేశారు. దాదాపు ఆరు నెలల క్రితం నేషనల్ హైవే రోడ్డు పనులు చేసే కాంట్రాక్టు సంస్థ పైపులైను తొలగిం చిందన్నారు. ఆ సంస్థ రోడ్డు పూర్తి చేసిన పిమ్మట పైపులైను పునః నిర్మాణం కోసం పనులు ప్రారంభించామన్నారు. రెండు రోజుల్లో పైన పేర్కొన్న ప్రాంతాలకు తాగు నీటి సరఫరా పునరుద్ధరించనున్నట్లు ఆయన తెలిపారు.

### ఎనికేపాడులో నా మట్టి- నా దేశం కలశ యాత్ర



రామవరప్పాడు: కేంద్ర యువజన వ్యవహా రాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయిలో ఎనికేపాడులోని విజయ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశా లలో నా మట్టి- నా దేశం కలశ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా గ్రామాల నుంచి సేకరించిన మట్టిని ఒకే కలశంలో కలిపి ఆ కలశాన్ని యాత్రగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి సుం కర రాము మాట్లాడుతూ ఈ కలశాన్ని ఎం పిక చేసిన చాంపియన్స్‌కు ఇచ్చి వారి ద్వారా ఢిల్లీలో గౌరవ ప్రధాన మంత్రి సమక్షంలో జరిగే జాతీయ స్థాయి కార్యక్రమానికి పంపి స్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సి పాల్ చెంచమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మధు, నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటింగ్ భీమాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ తిరిగి సీఎం కావాలని అజ్మీర్ దర్గాలో ప్రార్థనలు



పెనమలూరు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాలని కోరుతూ గంగూరుకు చెందిన పలువురు ముస్లింలు అజ్మీర్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంగూరుకు చెందిన 60 మంది ముస్లింలు మాజీ ఎంపీటీసీ సభ్యుడు అక్బర్‌పా షా పర్యవేక్షణలో జనాబ్ షేక్‌దావూద్ నేతృ త్వంలో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో కాజా గరీబ్ నవాజ్ షరీఫ్ దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో తిరిగి జగన్ సీఎంగా గెలవాలని, పెనమలూరు ఎమ్మెల్యేగా పార్థసారథి విజయం సాధించాలని కోరారు. అనారోగ్యంతో ఉన్న గంగూరు సర్పంచి తస్లీ మున్నీసా కోలుకోవాలని, గంగూరు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి గ్రామాభి వృద్ధి జరగాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు.

### ఎస్ఆర్ఆర్‌లో క్యాంపస్ డ్రైవ్

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశా లలో శుక్రవారం దివీస్ ల్యాబ్, నేయాన్ లెన్సెస్, జవహర్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యాన క్యాంపస్ డ్రైవ్ జరిగింది. దీనిలో మొత్తం 241 మంది ఇంటర్వ్యూలకు హాజరవ్వగా 48 మందిని ఎంపిక చేశారు. దివీస్ ల్యాబ్‌లో ఉద్యోగాల కోసం 197 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరవ్వగా 39 మంది ఎంపి కయ్యారు. మరో 45 మందిని తదుపరి ఇం టర్వ్యూకు ఎంపిక చేశారు. నేయాన్‌లెన్సె స్‌లో ఉద్యోగాల కోసం 44 మంది ఇంట ర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో తొమ్మిది మంది తర్వాత ఇంటర్వ్యూకు ఎంపిక య్యారు. దివీస్ ల్యాబ్‌కు ఎంపికైన వారు ఈనెల 20వ తేదీలోపు విధుల్లో చేరాలని ఆఫర్ లెటర్లు అందజేశారు. డ్రైవ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, విజయదీప్ గుమ్మడి, డాక్టర్ వి.శ్రీనివాసరావు జవహర్ నాలెడ్జి సెంటర్ సిబ్బంది పర్యవేక్షించారు.

# సమర్ధంగా జగనన్న ఆరోగ్య సురక్ష

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్**



పెనమలూరులో పారిశుద్ధ్య కార్మికురాలికి వైద్యం చేయిస్తున్న జేసీ అపరాజితాసింగ్



పెనమలూరు వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కేడీసీసీబీ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి

పెనమలూరు: జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష సమర్థంగా అమలు చేస్తున్నామని జాయింట్ కలె క్టర్ డాక్టర్ అపరాజితాసింగ్ అన్నారు. పెనమ లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికీ సర్వే నిర్వహించి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్య శిబిరాల్లో అన్నిరకాల వైద్య పరీక్షలు చేసి వ్యాధితో ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి అవసరమైతే ఆరోగ్యశ్రీ అమలు చేసి మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు.

**కార్మికురాలికి చికిత్స చేయించిన జేసీ**

పెనమలూరు పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురా లిగా పని చేస్తున్న తిరుపతమ్మ కాలికి గాయమై ఇబ్బంది పడుతుండటంతో గమనించిన జాయింట్ కలెక్టర్ అపరాజితాసింగ్ దగ్గర ఉండి వైద్య పరీక్షలు చేయించారు. తిరుపతమ్మకు బీపీ, షుగర్ పరీక్షలు చేయించారు. కాలి గాయానికి డ్రెస్సింగ్ చేయిం చారు. బాధతో ఉన్న కార్మికురాలిని ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్మికురాలు కోలుకునే వరకు వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే జగనన్న ఆకాంక్ష..**

ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే జగనన్న ఆకాంక్ష అని కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. ఆమె పెనమలూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఈ వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, ప్రత్యేకా ధికారి ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీతాశర్మ, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, ఏవో లోయ శివ శంకర్‌రావు, ఈవోపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, వైద్యాధికారి బిజిలీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నేతలు కొడాలి సుష్మ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మాదు శ్రీనివాసరావు, తెన్నేటి ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. దాదాపు 370 మందికి వైద్య సేవలు అందించారు.

**కానూరులో...**

కానూరు 3వ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 410 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. అసిస్టెంట్ కమిషనర్ కె.అభినేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహి స్తున్నామని, ప్రజలు వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ నేతలు వేమూరి బాలకృష్ణ, చాన్ బాషా, తుమ్మల వరదీస్, రెహమాన్, అజీజుల్లా, షాబు, ఖాదర్, లతీఫ్, అఫీజ్, శ్రీకాంత్ పాల్గొ న్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన**

గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠ శాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, సర్పంచి నిడమర్తి సౌజన్య ప్రారంభించారు. అనంతరం శిబి రంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యులు పి.శివప్రసాద్, ఐ.సాయివైష్ణవి, నిమ్మగడ్డ అఖిల్, శ్రీశృతి నేతృత్వంలో 466 మందికి వైద్య సేవలం దించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఎంపీడీఓ ఈ.సత్యకుమార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. గ్రామ వలంటీర్లు దగ్గరుండి రోగులకు కేస్‌షీట్లు నమోదు చేయించ డంతో పాటు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి ఎండీ హాజీబేగ్, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.జయరాజు, మహిళా విభాగం నాయకురాలు కూరాటి అరుణకుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం**

కంకిపాడు: ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోం దని జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు అన్నారు. మండలంలోని మంతెన గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. శిబిరాన్ని గ్రామసర్పంచ్ వీరంకి వెంకట రమణ ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను పరిశీలించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించారు. శిబిరంలో వైద్యా ధికారి డాక్టర్ సుధా ప్రసూజ, డాక్టర్ నిఖిత, జన రల్ సర్జన్ డాక్టర్ దినేష్, డాక్టర్ ప్రిస్కిల్లా, కంటి వెలుగు ఆప్తాలమిక్ ఆఫీసర్ రాజేష్‌కుమార్ వైద్య సేవలు అందించారు. 556 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, జగన్నాథపురం సర్పంచ్ పిన్నబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ బండి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పటాకుల శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి షాహిద్ బాబు, ఎంపీడీఓ అనూష, తహసీల్దార్ పీఎస్‌వీ ప్రసాద్, ఈఓ కూర్మారావు, వీఆర్ఓ సుబ్ర మణ్యం పాల్గొన్నారు.



గన్నవరంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ రవి, జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి



మంతెనలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ప్రజాప్రతినిధులు

### మహిళలకు టీడీపీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఉయ్యూరు: మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా మంత్రి రోజాపై టీడీపీ అనుచిత వ్యాఖ్యలు చేయ టం ఆ పార్టీకి మహిళల పట్ల ఉన్న వైఖరిని తేట తెల్లం చేసిందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మూడో వార్డు కౌన్సిలర్ తెనాలి పద్మావతి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి రోజాపై టీడీపీ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెనాలి పద్మావతి మాట్లాడుతూ మంత్రి రోజాపై టీడీపీ చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. మహిళలకు బహిరంగ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ నేతలు అవా కులు, చవాకులు పేలితే మహిళలు అందరం బుద్ధి చెబుతామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్షతున్నీసాబేగం, కౌన్సిలర్లు ఊర శ్రీవాణి, నూర్జహాన్, నాయకులు దిరిశం జ్యోతిర్మయి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన షేక్ అబుక లాంను మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

### 9వ తరగతి విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్

విజయవాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది 9వ తరగతి విద్యార్థులకు సీబీఎ స్ఈ(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) సిలబస్‌ను అమలు చేస్తున్నట్లు నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపా ల్‌రెడ్డి తెలియజేశారు. ఈ ఏడాది విజయవాడ రూరల్ మండలంలో నున్న, రామవరప్పాడు, నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సీబీఎస్ఈ సిల బస్ అమలవుతుందన్నారు. ప్రతి విద్యార్థి వివరా లను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తారన్నారు.

### బీమా నగదు అందజేత

గన్నవరంరూరల్: మండలంలోని ముస్తాబాదలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బొడ్డపాటి విజయ్ కొండలరావు కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా రూ.10వేలు తక్షణ సహాయాన్ని శుక్రవారం సర్పంచ్ వేము రాధాకృష్ణ ఆ కుటుంబా నికి అందజేశారు. వార్డు సభ్యురాలు శ్రీలక్ష్మి, సచి వాలయం-1 ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ జెట్టి నానారావు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలి

- ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి
- వివిధ శాఖల పనితీరుపై మండల పరిషత్ సమావేశంలో చర్చ





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజ్యలక్ష్మి, పక్కన జెడ్పీటీసీ బాకీ బాబు, ఎంపీడీఓ అనూష

కంకిపాడు: ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచే యాలని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి అన్నారు. కంకి పాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం , విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గ్రామ గ్రామానా సురక్షిత తాగునీటి యూనిట్లను ఏర్పాటుచేసి ప్రజలకు తక్కువ ఖర్చుతో సురక్షిత తాగునీటిని అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. జెడ్పీ టీసీ సభ్యుడు బాకీ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాలవెల్లువ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం ఆయా శాఖల పనితీ రుపై సమీక్ష నిర్వహించారు.

**కుందేరు బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపాలి**

బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, మరమ్మ తులు కాకుండా శాశ్వత బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరె క్టర్, కుందేరు ఎంపీటీసీ నందిపాటి బిం దుమాధవి కోరారు. బ్రిడ్జిపై అమర్చిన ఇనుప రేకులు శిథిలమై ఊడిపోయి, పెద్ద పెద్ద రం ధ్రాలు ఏర్పడటంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. మం డల పరిషత్ సమావేశం తీర్మానం ద్వారా ఎమ్మెల్యే పార్థసారథి, ప్రభుత్వం దృష్టికి సమస్య తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీఓ అనూష మండల ప్రగతి నివేదికను సమర్పించారు. సమావేశంలో తహసీల్దార్ పీఎస్‌వీ ప్రసాద్, ఎంఈఓ ప్రసాద్, ఈఓఆర్డీ పీవీఎస్ మైథిలి, వైస్ ఎంపీపీ ధూళిపూడి కృష్ణ కిషోర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు, అధికారులు పాల్గొన్నారు.

## 15 నుంచి చినకంచిలో దసరా నవరాత్రులు

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలో ప్రసిద్ధ చంద్రశేఖరేంద్ర సరస్వతిస్వామి దేవస్థానం (చినకంచి)లో ఈ నెల 15వ తేదీ నుంచి శ్రీకా మాక్షి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ మొక్కపాటి శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సం దర్భంగా అమ్మవారికి ప్రతి రోజు అలంకార ములు, అర్చనలు, చండీ పారాయణలు, శ్రీమహా విద్య పారాయణలు, చండీ, క్షమహావిద్యాహో మాలు, ఖడ్గమాల, కుంకుమ పూజలు జరు గుతాయని, భక్తులందరూ ఈ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగ లరని విజ్ఞప్తి చేశారు.

### సచివాలయాల పరిధిలో వార్డుల విభజన

నున్న(విజయవాడరూరల్):ప్రజల సౌకర్యార్థం నున్న గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు సచి వాలయాల పరిధిలో వార్డులను విభజన చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ తెలియ జేశారు. 1వ సచివాలయం పరిధిలో 6,7,8,14,15 వార్డులు, 2వ సచివాలయం పరిధిలో 1,2,3,4,5 వార్డులు, 3వ సచివాలయం పరిధిలో 9,10,11,12,13 వార్డులను విభజన చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రకారం ప్రజలు తమ అవసరాలకు పైన తెలియజేసిన సచివాలయాలకు వెళ్లి సేవలను పొందవచ్చునన్నారు.

### పూజా సామగ్రి సరఫరాకు టెండర్లు

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆల యంలో కిరాణా సామగ్రి, శేష వస్త్రములు, పూల దండలు సరఫరా నిమిత్తం శుక్రవారం సీల్డ్ టెం డర్లు సమర్పించారు. దేవదాయ శాఖాధికారి సుపద్మ దేవి సమక్షంలో ఈ టెండర్లు తెరిచి తక్కువ ధరకు కోట్ చేసిన వారికి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి మాట్లాడుతూ పూజా ప్రసాద సామగ్రి, శానిటరీ వస్తువులు సరఫరా చేసే నిమిత్తం నలుగురు పోటీ పడగా శివకోటి నాగేశ్వ రరావు జనరల్ స్టోర్స్, రామవరప్పాడు వారు తక్కువగా కోట్ చేశారన్నారు. అమ్మవారికి శేష వ స్త్రాల సరఫరా నిమిత్తం ముగ్గురు పోటీ పడగా శ్రీ సూర్య టెక్స్ వారు తక్కువ ధరకు కోట్ చేశారని, పూలదండలు సరఫరా చేయడానికి నాగమణి ఫ్లవర్ స్టాల్, రామవరప్పాడు వారు తక్కువ ధర కోట్ చేశారని తెలిపారు. టెండర్ దక్కించుకున్న వారు ఈ ఏడాది డిసెంబర్ ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 30వ తేదీ వరకు ఆయా వస్తువులను సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు.

## నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న రాజశేఖర్

రామవరప్పాడు: ఇంజినీరింగ్ విద్య అనంతరం పరి శ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు విద్యార్థి దశలోనే అందిపుచ్చుకోవాలని ఐఈటీఈ చైర్మన్ బి. రాజశేఖర్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని ఎస్సార్కే ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎలక్ట్రానిక్స్- కమ్యూనికే షన్ విభాగం ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎల క్ట్రానిక్స్ టెలీ కమ్యూనికేషన్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) స్టూడెంట్ ఫోరమ్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ ఫోరమ్ ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఇమేజ్ ప్రాసెసింగ్, అప్లికేషన్ ప్రాముఖ్యతపై అవగాహన పరిచారు. మెడికల్ రంగంలో ఇమేజ్ ప్రాసెసింగ్‌ను విరివిగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఏకాంబరం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచన లకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు చేయా లన్నారు. ఉన్నత విద్యతో పాటు అంతర్గత నైపు ణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి శ్రీ గౌరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 10లోగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలి



నాగవరప్పాడులో ఈ క్రాప్ నమోదు చేస్తున్న వీఏఏ

ఉంగుటూరు: ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న నేపథ్యం లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈకేవైసీ నమోదు వేగవంతంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయించు కున్న రైతుల నుంచి బయోమెట్రిక్‌ను సిబ్బంది సేకరిస్తున్నారు. ఈ ఏడాది వాతావరణం అను కూలించి సార్వా వరి పైరు ఏపుగా పెరిగి పంట ఆశాజనకంగా ఉంది. మండలంలో సుమారు 26వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు సాగు చేస్తు న్నారు.

**ధాన్యం విక్రయాలకు ఈకేవైసీ ఎంతో అవసరం**

ఆరుగాలం కష్టించి రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించాలంటే ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు తప్పనిసరి. రైతులు నాట్లు వేసిన నాటి నుంచి వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో ఈ క్రాప్ నమోదు ప్రారంభించగా ఇప్పటివరకు దాదాపు 26వేల ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు పూర్తయింది. మండల వ్యాప్తంగా 10,800 మం ది రైతులు ఉండగా 4500 మంది రైతులు ఈకే వైసీ చేయించుకున్నారు. ఈ నెల 10లోగా ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాల్సి ఉంది. ఈ క్రాప్ నమోదు ద్వారా ఎన్ని ఎకరాల్లో ఏ పంట పండి స్తున్నారు. పండించిన పంటకు మార్కెట్ ఏ విధంగా కల్పించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది. ఇంకా ఈకేవైసీ పూర్తి చేయని రైతులు సంబంధిత ఆర్‌బీకేల్లో ఈ నెల 10లోగా ఈకేవైసీ పూర్తి చేయాలని వ్యవసాయశాఖ అధికారి హరీష్‌కుమార్ కోరారు.

## కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్): బాపులపాడు మండ లంలోని రేమల్లే మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని ఏపీ నాటక అకా డమీ డైరెక్టర్ నక్కా గాంధీ, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని ప్రారంభించారు. అనంతరం బాపులపాడు, వీరవల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ఎంజే మంజూష ఆధ్వర్యంలో వైద్యుల బృందం 570 మందికి వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ జోగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గన్నవరంరూరల్: మండలంలోని కొండపావులూరు, పురుషోత్తప ట్నం గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీ ఎల్ గుణదల ఈఈ పి.హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. గన్నవరం సెక్షన్ పరిధిలో కొత్త లైన్ పనులు జరుగుతున్నాయ ని, ఆ కారణంగా సరఫరా నిలుపుతున్నట్లు, గృహ, వ్యవసాయ, వ్యాపార, పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.



## తుదిదశకు మల్లేశ్వరస్వామి ఆలయ పనులు

- ఆలయానికి చేరిన విగ్రహాలు
- పరిశీలించిన ఈవో, వైదిక కమిటీ



విగ్రహాలను పరిశీలిస్తున్న ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఆలయం చుట్టూ ప్రతిష్ఠించే 23 విగ్రహాలు శుక్రవారం దేవస్థానానికి చేరాయి. మహా మండపం వద్దకు చేరిన విగ్రహాలను క్రేన్‌తో స్వామి వారి ఆలయం వద్దకు చేర్చారు. ఆలయం చుట్టూ ప్రతిష్ఠించే విగ్రహాలను దుర్గగుడి ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు పరిశీ లించారు. స్వామివారి ప్రధాన ఆలయం చుట్టూ ప్రతిష్ఠించే త్రిపురాంతకమూర్తి, దక్షిణామూర్తి, గజసంహారమూర్తి, భిక్షాటన మూర్తి, హరిహరమూ ర్తి, అర్ధనారీశ్వరమూర్తి, వృషభారుడ మూర్తి, వీర భద్రస్వామి, చతుర్ముఖ బ్రహ్మ , చంద్రశేఖరమూర్తి, సుబ్రహ్మణ్య స్వామి, లింగోద్భవమూర్తి, గణపతి స్వామి విగ్రహాలతో పాటు అష్ట దిక్పాలకుల విగ్రహాలు, పడమర భాగంలో మొదటి కర్ణకోట మధ్యభాగంలోని శరభమూర్తి, శిఖర భాగంలోని చతుర్ముఖ బ్రహ్మ విగ్రహాలను వైదిక కమిటీ పరిశీ లించింది. ఆలయ ప్రధాన భాగాల్లో విగ్రహాల పనుల పురోగతిని ఈవో భ్రమరాంబ అడిగి తెలు సుకున్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప, సీఈవో ఎస్.రమేష్‌బాబు, వైదిక కమిటీ సభ్యులు మురళీధర్ శాస్త్రి, శంకర శాండిల్య, యజ్ఞనారాయణశర్మ పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన





రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రూట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

పెనమలూరు: అక్టోబర్ నెలలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని రూట్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పోలవరపు విజయభాస్కర్ అన్నారు. కానూరు అశోక్‌నగర్‌లో శుక్రవారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచటా నికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు రైల్వేస్టేషన్‌లో పింక్ రిబ్బన్, సంతకాల సేకరణ కార్యక్రమం చేపడతామని తెలిపారు. 12వ తేదీ ఉదయం 6 గంటలకు అశోక్‌నగర్ నుంచి కానూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. 22వ తేదీన విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికు లకు అవగాహన, 29న కానూరు రూట్స్ కార్యాల యంలో రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేస్తామన్నారు. తొలిదశలోనే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించగలిగితే క్యాన్సర్‌ను జయించవచ్చని అన్నారు. కార్యక్రమం లో సభ్యులు జి.వెంకటరమణ, సంజయ్,శర్మ, పద్మజ, కామేశ్వరి పాల్గొన్నారు.

### అలరించిన ఆపాత మధురాలు

విజయవాడ కల్చరల్: హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఆపాత మధురాలు కార్యక్రమం అలరించింది. సాయి లాహిరి లాహిరిలో సినీ సరిగ మల సప్తస్వరాలు ఆధ్వర్యంలో అమర గాయకులకు స్వరనీరాజనం కార్య క్రమం జరిగింది. సీనియర్ గాయకుడు కేవీ రమణబాబు ఆధ్వర్యాన గాయనీ గాయకులు రూపశ్రీ, శివనాగలక్ష్మి, రసూల్‌బాబు, కృష్ణకుమారి, ప్రియలహరి, శ్యామ్‌సుందర్ ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం, సుశీల, భానుమతి గానం చేసిన గీతాలు మధురంగా ఆలపించారు. కార్యక్రమంలో సీనియర్ గాయకుడు డేవిడ్‌రాజు, శ్యాంప్రసాద్, వివిధ సంస్థల ప్రతినిధులు మాంతి రమణ, జిలానీ ఖాన్ పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రావీణ్యం పెంపొందించుకోవాలని కళాశాల విద్య ఆర్జేడీ డాక్టర్ సి.కృష్ణ పిలుపునిచ్చారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో శుక్ర వారం జాతీయ స్థాయి రెజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన కళాశాల విద్యార్థి ఎస్కే బాష అభినందన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, వ్యాయామ విద్య విభాగాధిపతి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్, అధ్యాపకులు డాక్టర్ డీవీవీ బాలసుబ్రహ్మణ్యం కళాశాల సిబ్బందితో కలిసి ఎస్కే బాషాను సత్కరించారు. కార్యక్రమంలో కళా శాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.